"జాగ్రత్తగా వెళ్లిరామ్మా, సావిత్రీ" అంది శాంతమ్మ.


"అలాగేనమ్మా, నీకు మందుబిళ్ల, మంచినీళ్లు నీ మంచం ప్రక్కన స్టూల్ మీద వుంచాను. ఒక అరగంట తరువాత ఆ బిళ్ల వేసుకోవడం మర్చిపోవద్దు. నేను కుట్టిన బట్టలు ఇచ్చి, మార్కెట్‌కు కూడా వెళ్లి ఇంట్లోకి కావల్సిన సరుకులు, కూరగాయలుకొని ఒక గంటలో తిరిగివస్తాను." అంది సావిత్రి.

అప్పుడు ఉదయం పది గంటలయిది. తల్లికి ఫలహారం పెట్టి, తను తిని బయటకు వెళ్లే సమయం. ఆ తల్లి, కూతుళ్ల మధ్య సంభాషణ ప్రతిరోజు ఇంచు మించుగా ఇలానే వుంటుంది. ఆ సమయంలో ఆవిడ "సావిత్రి, పాపం, పిచ్చితల్లి. తన జీవితం గురించి, తన సుఖం గురించి ఏ మాత్రం పట్టించుకోదు. తన ఇద్దరి చెల్లెళ్లకి, తమ్ముడికి కావల్సినవన్నీ సకూర్చడానికి ఆయన పోయినప్పటి నుంచి రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడింది. చెల్లెళ్లకు, తమ్ముడికి పెళ్లిళ్లు అయిన తరువాతనే తను పెళ్లి చేసుకుంటానని పట్టుపట్టింది." అందరి పోషణ, చదువులు దాని రెక్కల కష్టంతోనే జరిగాయి. పెళ్లిచేసుకుని పిల్లాపాపలతో సుఖంగా కాపురం చేయాల్సిన ఈ వయసులో పెళ్లి, పెటాకులు లేకుండా దానిని కష్టపడమని బ్రహ్మదేవుడు దాని నుదుట రాసి పెడితే ఆ రాతను ఎవరు తప్పించగలరు? నేను కన్నుమూసేలోపు దానికి మూడు ముళ్లు పడటం చూసే యోగం నాకు వున్నదో, లేదో!" అని వాపోవడం దినచర్యలో ఆవిడకు ఒక అలవాటు పడింది. ఆమెలోని కన్నె అందాలు కాలగమనంతో ఆమెకు దూరమవుతున్నాయి. కన్నె మనసులో సహజంగా వుండే కోరికలు కూడా ఆమెలో అదృశ్యమైనాయి.

# మగదిక్కు

కూచిభట్ల శ్రీనివాస శాస్త్రి

కథ



తరువాత ముగ్గురు కూతుళ్ళ పెళ్లిళ్ళు చేయాలనే బెంగ క్రుంగ దీసింది. క్రమేణ ఆయన ఆరోగ్యం క్షీణించి అనారోగ్యంతో మంచం పట్టాడు. కుటుంబ భారమంతా సావిత్రి మీద పడింది. చెల్లెళ్లు, తమ్ముడు చదువులను మధ్యలో ఆపం ఇష్టం లేక ఆమె రాత్రింబవళ్ళు కుట్టు మిషన్ మీద కష్టపడి పనిచేయడం మొదలు పెట్టింది. ఆమె పడే కష్టాన్ని చూస్తూ తల్లి దండ్రులు లోలోపల బాధపడుతూ ఆమెకు పెళ్లి చేస్తే ఈ కష్టాల నుంచి విముక్తి లభిస్తుందని తమ ఉద్దేశ్యాన్ని ఆమెకు చాలా సార్లు తెలియజేశారు. కాని సావిత్రి "చెల్లెళ్ళ పెళ్లిళ్లయి, తమ్ముడికి ఉద్యోగం వచ్చిన తరువాతనే నా పెళ్లి గురించి ఆలోచిస్తాను"అని చెప్పేది. కుటుంబ బాధ్యత తెల్సిన ఆమె మాటలకు వాళ్లు ఎదురు చెప్పలేకపోయారు. కాలం గడుస్తోంది. సావిత్రి శ్రమ జీవితానికి భాగం అయింది. ఒకరోజు అటువంటి ఆలోచనలు మనసులో చెలరేగుతూ వుండగా గతం అంతా ఆవిడకు ఒక్కసారిగా స్ఫురించింది.

శాంతమ్మ భర్త రాఘవయ్య ఒక ప్రైవేటు కంపెనీలో గుమస్తాగా పనిచేశాడు. ఆయన జీతంతో పాటు కుటుంబ భారం కూడా పెరిగింది. ముగ్గురు కూతుళ్లు, తరువాత నాల్గవ సంతానం కొడుకు. పెద్దకూతురు సావిత్రికి చదువ్వలేదు. కాని కుట్టుమిషన్ బాగా నేర్చుకుంది. ఇంటిపనుల్లో, వంట పనుల్లో తల్లికి బాగా సహాయపడేది. ఆమె చెల్లెళ్లు, తమ్ముడు చదువుల్లో రాణించారు. పెద్ద చెల్లెలు సుధా డిగ్రీ, చిన్న చెల్లెలు లత ఇంటర్మీడియెట్, తమ్ముడు పదవ తరగతిలోకి వచ్చారు. అప్పటికే రాఘవయ్య రిటైర్ అయివచ్చిన గ్రాట్యూటీస్ డబ్బుతో ఒక చిన్న ఇల్లు కొన్నాడు. ఉద్యోగం చేసినంత కాలం ఆయన సంపాదన కేవలం ఇల్లు గడవటానికి మాత్రమే సరిపోయింది. ఏమీ దాచలేకపోయాడు. రిటైర్ అయిన

రాఘవయ్య ఒక రాత్రి హఠాత్తుగా గుండె జబ్బుతో మరణించాడు. వాళ్ల కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని ఆయన అక్కకొడుకు గోపాల్ కట్నకానుకలు లేకుండా సుధాను పెళ్లి చేసుకున్నాడు. అప్పుడామె డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగప్రయత్నంలో వుంది. పెళ్లి కాగానే కాపురానికి వెళ్లిపోయింది. తరువాత లత కూడా డిగ్రీ పాస్ అయింది. బ్యాంక్ టెస్ట్‌లోను, దాని ఇంటర్వ్యూ టెస్ట్‌లో కూడా సెలక్టయింది. అదృష్ట వశాత్తు ఉన్న వూర్లోనే ఆమెకు బ్యాంక్ ఉద్యోగం వచ్చింది. బ్యాంక్‌లో ఆమె కొలీగ్ వేణు ఆమెను కట్న కానుకలు లేకుండా పెళ్లి చేసుకుంటానని ముందుకు వచ్చాడు. అతని కుటుంబ సాంప్రదాయాలు మంచివని తెలుసుకుని శాంతమ్మ అతనితో లత పెళ్లి క్లుప్తంగా జరిపించింది. సుధా, లతల పెళ్లిళ్ల ఖర్చులకు సావిత్రి

కొంత డబ్బు అప్పు చేయవల్సి వచ్చింది. అయితే తమ్ముడు రవి పెళ్లి గురించి శాంతమ్మకి, సావిత్రికి ఏ మాత్రం బెంగలేదు. ఉద్యోగంలో చేరిన మగవాడికి పెళ్లికావడం సమస్య కాదనీ, అతనికి ముందు ఉద్యోగం రావడమే ముఖ్యమని అనుకున్నారు. కాని సావిత్రి పెళ్లికాకుండా వుండటాన్ని తల్లి జీర్ణించుకోలేకపోతోంది. వయసు దాటిన తరువాత ఆమె పెళ్లి చేసుకున్నా ఏమి ప్రయోజనం అని బాధపడుతూ బెంగపెట్టుకుంది. ఆవిడ ఆరోగ్యం క్షీణించి మంచం పట్టింది.

రవి డిగ్రీ పాస్ అయిన తరువాత యల్.ఐ.సి టెస్ట్ రాసి ఉద్యోగం సంపాదించాడు. కాని ఆ ఉద్యోగం వేరే వూళ్లో వచ్చింది. అక్కడికి వెళ్లి ఉద్యోగంలో చేరాడు. అతని తల్లి, అక్క ఊహించినట్లుగానే అతనికి త్వరలోనే ఒక మంచి సంబంధం వచ్చి పెళ్లయింది. కోడలు కమల. రవి కమలను కాపురానికి తీసుకువెళ్లూ శాంతమ్మను, సావిత్రిని తనతో వచ్చి తన దగ్గరే వుండమని కోరాడు. కాని లోతుగా ఆలోచించిన సావిత్రి దానికి అంగీకరించలేదు. జబ్బుతో మంచాన పడి వున్న అత్తకు కొత్తగా పెళ్లయి వచ్చిన కోడలు సేవలు చేస్తుందా? పెళ్లి కాకుండా వున్న తనను గౌరవంగా చూస్తుందా? ఈ ప్రశ్నలు ఆమెకు ఎదురైనాయి. శాంతమ్మ ఆలోచనలు, అనుమానాలు కూడా అవే.

"నన్నిక్కడ సావిత్రి బాగానే చూసుకుంటుంది. నువ్వు, కమల నీకు శెలవు దొరికినప్పుడు ఇక్కడకు వచ్చి వుండండి. మీ కొత్త కాపురం స్థిరపడిన తరువాత నేను, సావిత్రి మీ ఇంటికి వచ్చి నాలుగు రోజులు వుంటాం" అంది. ఆవిడ రవితో, అతను ఎదురు చెప్పలేదు. ఆ విధంగా కొడుకు, కోడలు వెళ్లి పోయిన తరువాత శాంతమ్మ, సావిత్రి ఇద్దరే ఇంట్లో మిగిలారు.

గతం గురించిన ఆలోచనలలో నుంచి వర్తమానంలోకి వచ్చి శాంతమ్మ గోడ గడియారం చూసింది. సరిగ్గా పదిన్నరయింది. సావిత్రి



చెప్పిన ప్రకారం మందు బిళ్ల వేసుకుని మంచి నీళ్లు తాగింది. తల్లి కూతుళ్ల దినచర్య మార్పులేకుండా సాగిపోతూ వుంది.

సుధాకి, లలితకు పిల్లలు పుట్టారు. కమల కూడా తల్లి అయింది. సావిత్రికి నలభై అయిదు సంవత్సరాలు నిండాయి. ఒక ఉదయం సావిత్రి బయటకు వెళ్లిన కొంచెం సేపటికి శాంతమ్మ అన్నరామయ్య వచ్చాడు. ఆయన "చెల్లెమ్మా, సావిత్రికి ఒక సంబంధం చూశాను. కాని ఆ అబ్బాయికి ఇది రెండవ పెళ్లి అవుతుంది. అతని మొదటి పెళ్లాం చనిపోయి అర్నెల్లయింది. వాళ్లకి అయిదేళ్ల పాప, మూడేళ్ల బాబు వున్నారు." అతనికి యాభైరెండేళ్లు. పిల్లల ఆలనా పాలనా చూస్తూ తనకు తోడుగా వుండటానికి అతను మళ్లీ పెళ్లి చేసుకుందా మనుకుంటున్నాడు. మన సావిత్రి అతని వయసుకు సరిపడుతుంది. అతను నాకు బాగా తెలుసు. మంచివాడు. యోగ్యుడు. ఆలస్యంగానైనా అది ఒక ఇంటిదైతే మనకు సంతోషమే కదా!" శాంతమ్మతో అన్నాడు. ఆవిడ ఆలోచించకుండా వెంటనే "నువ్వెన్న యినా చెప్పు, అన్నయ్యా, దానికి రెండవ పెళ్లి సంబంధం చేయడం నాకేమాత్రం ఇష్టం లేదు. అది చాలా కాలం చెల్లెళ్ల కోసం, తమ్ముడి కోసం మిషన్ కుడుతూ కష్టపడింది. ఇప్పుడది రెండవ సంబంధం చేసుకుని సవితి పిల్లల బాధ్యత మీదవేసుకుని మళ్లీ సుఖంలేని జీవితం గడపడానికా? ఈ సంబంధం వద్దుకాని, ఏదైనా మొదటి పెళ్లి సంబంధం చూడు" అంది.

"నువ్వెన్నయినా చెప్పు, అన్నయ్యా, దానికి రెండవ పెళ్లి సంబంధం చేయడం నాకేమాత్రం ఇష్టం లేదు. అది చాలా కాలం చెల్లెళ్ల కోసం, తమ్ముడి కోసం మిషన్ కుడుతూ కష్టపడింది. ఇప్పుడది రెండవ సంబంధం చేసుకుని సవితి పిల్లల బాధ్యత మీదవేసుకుని మళ్లీ సుఖంలేని జీవితం గడపడానికా? ఈ సంబంధం వద్దుకాని, ఏదైనా మొదటి పెళ్లి సంబంధం చూడు" అంది.

"నువ్వు చెప్పింది బాగానే వుంది కాని చెల్లెమ్మా, సావిత్రి వయసుకు సరిపడే అబ్బాయి పెళ్లి కాకుండా వుంటాడా? నువ్వు కూడా వాస్తవంగా ఆలోచించు, నేనయితే నువ్వు కోరినట్లు మొదటి సంబంధం కోసం గట్టి ప్రయత్నం చేస్తాను. అన్నట్లు చెప్పడం మరిచిపోయాను. నేను పదకొండు గంటల బస్సు అందుకుని అవసరమైన పనిమీద వెంటనే తిరిగి వెళ్లాలి. మళ్లీ వారానికి ఇక్కడికి వచ్చి ఒక రోజంతా స్తిమితంగా వుంటాను. కాని చెల్లెమ్మా, ఒక్కమాట. ఈ సంబంధం సంగతి సావిత్రి చెవిన కూడా వేసి దాని అభిప్రాయం కనుక్కో, వస్తా" అని రామయ్య హడావిడిగా వెళ్లిపోయాడు.

సావిత్రి ఇంటికి తిరిగి రాగానే శాంతమ్మ తన అన్నచెప్పిన రెండవ పెళ్లి సంబంధం గురించి వివరంగా చెప్పి "మీ మామయ్య ఈ సంబంధం గురించి నీకు చెప్పమన్నాడని నీకు చెప్పాను గాని, ఇది నాకేమాత్రం ఇష్టం లేదు" అంది. "ఒక షరతుమీద అయితే నాకిష్టమే" అంది సావిత్రి తల్లి అయిష్టాన్ని పట్టించుకోకుండా.

"నువ్వు ఏ షరతు మీద ఇష్టపడినా, ఈ రెండవ పెళ్లి సంబంధం నాకు అసలు ఇష్టం లేదు" అంది శాంతమ్మ.

"నీ పిచ్చిగాని, నా ఈడుకి సరిపడే అబ్బాయి దొరుకుతాడంటావా, అదికూడా, పెళ్లికాని వాడు? మొదటి సంబంధం పెళ్లి చేసుకునే వయసు నాకు ఇరవై సంవత్సరాల క్రిందటే దాటిపోయింది. నువ్వు కూడా బాగా ఆలోచించమ్మా, నా మీద ప్రేమతో నువ్వు అలా అంటున్నావు కాని, వాస్తవాన్ని మనం ఎదిరించలేం కదా! ఇంతకీ నా షరతేమిటంటే నిన్ను కూడా నాతోపాటు తన ఇంట్లో అతను వుండనివ్వడానికి అంగీకరించాలి. అది రెండవ పెళ్లి సంబంధం అయినా సరే. నా దారిన నేను పెళ్లి చేసుకుని వెళ్లిపోతే మంచాన పడి ఒంటరిగా వున్న నీకు దిక్కెవరు? నిన్ను నా దగ్గర వుంచుకుని కంటికి రెప్పలాగా చూసుకున్నప్పుడే నాకు స్తిమితం".

"సావిత్రీ, నా మీద నీకున్న ప్రేమకు నీ మంచితనానికి నేను తట్టుకోలేకపోతున్నానే. నువ్వు చాలా ఎత్తు ఎదిగిపోయావే" అంటూ ఆవిడ కళ్ళనీళ్లు తుడుచుకుంది. వారం గడిచింది. రామయ్య వచ్చి, "నేను చెప్పిన సంబంధం గురించి సావిత్రికి చెప్పావా? ఏమంది?" అడిగాడు శాంతమ్మని. అప్పుడు సావిత్రి ఇంట్లోనే వుంది.

"పెళ్లయిన తరువాత నా తల్లిని నాతో కూడా వుండనిస్తే నాకీ సంబంధం ఇష్టమే, మామయ్యా" అంది. రామయ్య నవ్వి "మీ ఇంటి పరిస్థితి అంతా అతనికి ముందుగానే చెప్పాను. అనారోగ్యంతో వున్న తల్లి ఒంటరిగా వుండటం మంచిది కాదనీ, ఆమె నీతో కూడా తన ఇంట్లోనే వుండటానికి తనకెటువంటి అభ్యంతరం లేదనీ, నీ షరతేమిటో తెలియకుండానే దానికతను అంగీకరించాడంటే ఎంత ఉన్నత స్వభావం కలవాడో ఆలోచించు" అన్నాడు.

"సరే మామయ్యా.ఈ సంబంధమే మాట్లాడు"

"సావిత్రి ఒప్పుకుంది. నీకిష్టమేనా" శాంతమ్మని అడిగాడు.

"ఈ సంబంధమే రాసి పెట్టి వుంటే తప్పుతుందా?" అని ముభావంగా అంది శాంతమ్మ. ఆవిడ ముఖంలో సంతోషానికి బదులు అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. దాని నిగ్రహించి సావిత్రి

"అమ్మా, నువ్వు కూడా దూరం ఆలోచించు నేను నీతో కల్సి వున్నంత కాలం, నాకు పెళ్లి కాకపోయినా ఒంటరిదాన్ని కాను కాని నీకు జరగరానిది జరిగితే నేను పెళ్లికాకుండా ఒంటరిగా వుంటే ఈ సమాజంలో నన్నందరూ చులకనగా చూస్తారు. నేను ఒంటరిగా నన్ను పోషించుకోగలను. అదినాకు తృప్తిని, సంతోషాన్ని ఇవ్వలేదు. నేను ఈ సంబంధం చేసుకుంటే నాభర్తను, సవితి పిల్లలను చూసుకుంటూ నా కుటుంబం కోసం శ్రమ పడుతున్నాననే తృప్తి నాకు వుంటుంది. ఇప్పుడు నాకు కావల్సినవి ఒక మగదిక్కు, కుటుంబం తోడు. అంతేగాని, ఈ వయసులో ఈ పెళ్లి నాకు పిల్లల్నికనడం కోసం కాదు" అని తల్లితో అంది. ఆవిడ ఆ మాటలతో తన మనసు మార్చుకుంది.

"సావిత్రీ, ఈ పెళ్లి చేయడానికి నేను మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను. ఇంకనువ్వేమీ నాకు చెప్పొద్దు" అంది.

"నువ్వు చెప్పిన ప్రతిమాట యదార్థమే. నా మనసులో వున్న ఆలోచనలే నువ్వు వెల్లడి చేశావమ్మా" అని రామయ్య సావిత్రితో అన్నాడు. ఆయన శాంతమ్మతో "మన సావిత్రికి భూదేవికి వున్నంత ఓర్పువుందని నీకూ తెల్సుగా! అది అటుకట్టుకున్నవాడినీ, ఇటు సవితి పిల్లల్నీ అతి తేలిగ్గా ఆకట్టుకుంటుందని నాకూ పూర్తిగా నమ్మకం వుంది" అన్నాడు.

"నువ్వు చెప్పింది నిజమేనన్నయ్యా" అంది శాంతమ్మ సావిత్రి మరేం మాట్లాడకుండా నవ్వింది.